జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కొసం

ఖమ్మం

గురువారం 5

డిసెంబర్ 2024



## ముగిసిన షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు

సంక్రాంతి సందర్భంగా జీవన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న మూడు మండలాల షటిల్ బ్యాట్మింటన్ పోటీలు బుధవారం రాత్రి రైల్వే స్టేషన్ రోడ్ లోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ఫైనల్ మ్యాచ్ తో ముగిశాయి. సంక్రాంతి సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఆదాయ పన్ను అధికారి లావుడియా జీవన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో సింగరేణి, కామేపల్లి, ఇల్లందు మండలాల షటిల్ బ్యాట్మెంటన్ పోటీలలో మూడు మండలాల నుంచి సుమారు 25 జట్లు తలపడ్డాయి. ఫైనల్ లో కామేపల్లి జట్టు కెప్టెన్ మేఘ వర్షిత్, యశ్వంత్, కారేపల్లి జట్టు కెప్టన్ షేక్ అమీర్ పాషా, కాకాటి సాయి జట్ల మధ్య జరగగా మూడు సెట్లు మ్యాచులు 2-1 తో కామేపల్లి నాయుడు టీం ప్రథమ స్థానం కైవసం చేసుకుంది, ద్వితీయ స్థానం కారేపల్లికి చెందిన అమీర్ టీం కైవసం చేసుకుంది.



అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా

## కట్టుదిట్టమైన చర్యలు

100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు

మద్దులపల్లి మార్కెట్ నిర్మాణంతో ఖమ్మం మార్కెట్ పై ఒత్తిడి తగ్గదల

ప్రపంచంలోనే మేటి మార్కెట్ హైదరాబాదులో నిర్మాణానికి ప్రణాళిక

బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్, సీపీ లతో కలిసి సందర్శించిన మంత్రి తుమ్మల

3

## హలో మాదిగ.. చలో హైదరాబాద్



4

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి



## వివాహేతర సంబంధం...

## చివరకు ఏం జరిగిందంటే..

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పుప్పాలగూడలో జరిగిన జంట హత్యలు కలకలం రేపిన విషయం తెలిసిందే.. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగుచూశాయి.. అనంత పద్మనాభస్వామి ఆలయ సమీపంలోని గుట్టల వద్ద దారుణ హత్యకు గురైన యువతి, యువకుడిని పోలీసులు గుర్తించారు. యువకుడిని మధ్యప్రదేశ్‌కు చెందిన అంకిత్ సాకేత్ (25) గా, మహిళను ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బిందు దివాకర్ (25) గా గుర్తించారు. అయితే.. వివాహేతర బంధమే ప్రాణాలు తీసిందని పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అయితే.. డబుల్ మర్డర్ కు కొద్దిరోజుల ముందు బిందు, సాకేత్ అదృశ్యమైనట్టు వేర్వేరు పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. దీంతో హత్యకు గురైంది వారిద్దరేనని పోలీసులు నిర్ధారించారు. ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నట్లు సమచారం..పోలీసులు, స్థానికుల సమాచారం ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బిందు, దివాకర్ దంపతులు? ఉపాధి కోసం కొంత కాలం క్రితం హైదరాబాద్‌కు వచ్చారు. ఈ దంపతులు మొదట్లో శంకర్‌పల్లిలో ఉండేవారు. దివాకర్ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. వీరికి ముగ్గురు పిల్లలున్నారు.. అయతే.. అక్కడ నివసించే సమయంలో హౌస్‌కీపింగ్ పనిచేసే సాకేత్‌తో బిందుకు పరిచయం ఏర్పడింది.. అది కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. ఇది తెలిసి దివాకర్ తన కుటుంబాన్ని వనస్థలిపురంలోని చింతల్‌కుంటకు మార్చాడు.అయితే.. ఆ తర్వాత కూడా వీరు కలుసుకునేవారు.. ఈక్రమంలోనే.. కొద్దిరోజుల క్రితం బిందు, సాకేత్ ఇళ్లనుంచి బయటకు వెళ్లిపోయారు.. భార్య కనిపించడం లేదని దివాకర్ ఈనెల 8న వనస్థలిపురంలో ఫిర్యాదు చేశాడు.. 11న సాకేత్ మాయమయ్యాడని అతని సోదరుడు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు..ఈ క్రమంలోనే.. ఈనెల 14న నార్సింగి పుప్పాలగూడ అనంత పద్మనాభస్వామి గుట్టల్లో రెండు మృతదేహాలున్నట్టు స్థానికులు నార్సింగి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.. క్వారీగుంత వద్ద సాకేత్ మృతదేహం ఉండగా.. ఒంటిపై కత్తిపోట్లు, ముఖంపై గ్రానైట్‌రాయితో కొట్టినట్టు ఆనవాళ్లు లభించాయి.. కొద్ది దూరంలో బిందు మృతదేహం ఉంది. తలపై రాయితో కొట్టినట్లు గాయలున్నాయి. ఈనెల 11న వీరిద్దరూ హత్యకు గురై ఉండొచ్చని, హత్యాప్రదేశంలో నలుగురుకు మించి ఉండొచ్చని పోలీసులు పేర్కొంటున్నారు.. ఇదే ప్రదేశంలో మద్యం సీసాలు కూడా లభించాయి.. అయితే.. హత్యకు ముందు ఏం జరిగిందన్న విషయంపై పోలీసులు భిన్న కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.సాకేత్ బిందుతో వ్యభిచారం చేయిస్తున్నట్లు సమాచారం.. ఈనెల 8న వనస్థలిపురం వెళ్లిన సాకేత్ బైకుపై బిందును తీసుకొని నానక్‌రామ్‌గూడ చేరాడు. అక్కడ ఓ మిత్రుడి గదిలో మూడు రోజులు ఉన్నాడు.. 11న ఫోన్‌కాల్ రావటంతో సాకేత్, బిందు అనంతపద్మనాభస్వామి గుట్టల వద్దకు చేరుకుని? అక్కడున్న వారితో కలిసి మద్యం తాగారు. ఆ తర్వాత గొడవ జరిగిందని.. హత్యలకు దారి తీసిందని పోలీసులు భావిస్తున్నారు. కాగా.. నిందితుల కోసం 5బృందాలు గాలిస్తున్నాయి. ఓ బృందం మధ్యప్రదేశ్ వెళ్లినట్టు పేర్కొంటున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాలు

తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాలు చోటు చేసుకున్నాయి. కారును లారీ ఢీకొన్న ఘటనలో ఓ మహిళ సహా చిన్నారి మృతి చెందింది. అటు, ఏపీలో సముద్ర స్నానానికి వెళ్లిన ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా వరంగల్ – హైదరాబాద్ జాతీయ రహదారిపై గురువారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. భువనగిరి మున్సిపాలిటీ రాయగిరి సమీపంలో వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీని కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది.ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తోన్న ఓ మహిళ సహా చిన్నారి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతులు మహబూబాబాద్ జిల్లా కేసముద్రంకు చెందిన వారిగా గుర్తించారు. కారు పూర్తిగా లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోగా.. జేసీబీ సాయంతో బయటకు తీశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**సముద్ర స్నానానికి వెళ్లి..**

అటు, సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన ఘటన ఏపీలోని అనకాపల్లి జిల్లాలో జరిగింది. యస్.రాయవరం మండలం రేవుపోలవరం తీరంలో సముద్ర స్నానానికి ఇద్దరు విద్యార్థులు బుధవారం వెళ్లారు. అలల ఉద్ధృతిలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు వచ్చి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతులు కాకర మణికంఠ (18), పసనబోయిన సాద్విక్ (10)గా గుర్తించారు. వీరు తుని మండలం లోవకొత్తూరు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.

## హరి నగరం సమీపంలో రెండు మోటార్ సైకిల్ ఢీ...

ఇద్దరు కానిస్టేబుల్ లకు తీవ్ర గాయాలు...

మరో వ్యక్తికి స్వల్ప గాయాలు.

**రుద్రవరం :** మండలంలోని హరినగరం సమీపంలో బుధవారం రాత్రి రెండు మోటార్ సైకిల్ లు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు కానిస్టేబుల్ లకు తీవ్ర గాయాలుగా మరో వ్యక్తి స్వల్పంగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు అహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలకు బందోవస్తుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో సంజామల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాముడు, దొర్నిపాడు పోలీస్ స్టేషన్ లోపనిచేస్తున్న చిన్న బాబు మోటార్ సైకిల్ పై ఆళ్లగడ్డ వైపు వస్తుండగా రుద్రవరం గ్రామానికి చెందిన రమణ, మరో ఇద్దరు వ్యక్తులు కలిసి మోటార్ సైకిల్ పై అహోబిలం వైపు వెళ్తుండగా హరి నగర సమీపంలోని నవ అహోబిలం కాంప్లెక్స్ దగ్గర రెండు మోటార్ సైకిల్ ఢీకొనడంతో ఇద్దరు కానిస్టేబుళ్లు తీవ్రంగా గాయపడగా రమణ స్వల్పంగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. వీరిని 108 వాహనం ద్వారా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఆ నాలుగు మండలాలకు మహర్దశ

**హైదరాబాద్ :** హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టాయి. మరికొన్ని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నాయి. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలు గణనీయమైన అభివృద్ధిని సాధించాయి. నగర విస్తరణలో భాగంగా రేవంత్ సర్కార్ ఫోర్త్ సిటీ పేరుతో ఫ్యూచర్ సిటీని ప్లాన్ చేస్తోంది. అందుకు సంబంధించిన కార్యచరణ ప్రారంభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐటీ సంస్థలు, పరిశ్రమలను స్థాపించేందుకు సర్కార్ శరవేగంగా ప్రణాళికలను రెడీ చేస్తోంది. ఫోర్త్ సిటీ చుట్టూ వీటిని ఏర్పాటు చేసేందుకు వీలుగా ప్రభుత్వ, పట్టా భూముల వివరాలను సేకరించేందుకు ఇప్పటికే రెవెన్యూ అధికారుల కసరత్తు చేస్తున్నారు.రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ఆరు మండలాల్లో ఈ పరిశ్రమలు స్థాపించనున్నారు. ఔటర్‌కు సమీపంలోని కొన్ని, ఎయిర్‌పోర్టుకు దగ్గరగా మరికొన్ని ప్రాంతాలను ఇప్పటికే అధికారులు పరిశీలించారు. ఆరు మండలాల్లో కొన్ని గ్రామాలను సూత్రప్రాయంగా ఎంపిక చేశారు. గత ప్రభుత్వం పరిశ్రమలకు స్థలాలిచ్చి ఇప్పటికీ కార్యకలాపాలు కొనసాగించకపోతే వాటిని వెనక్కితీసుకునేందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రెవెన్యూ అధికారులు నిర్ణయించారు. ఫోర్త్ సిటీకి పదిహేను కిలోమీటర్ల విస్తీర్ణంలో కొత్తగా పరిశ్రమలు, టెక్స్‌టైల్ హబ్‌లను ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమీపంలో ఫాక్స్‌కాన్ సంస్థ ఆపిల్ ఫోన్ విడిభాగాల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే షాబాద్ మండలంలో ఎలక్ట్రిక్ ఈవీ బస్సుల తయారీ, టెక్స్‌టైల్స్ పరిశ్రమలు ఇప్పటికే తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. కొత్తగా ఆయా ప్రాంతాల్లో ఐటీ, పరిశ్రమల హబ్‌లతో పాటు ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూషన్స్, గేమింగ్ జోన్స్, రెస్టారెంట్లను ప్రారంభిస్తే రానున్న నాలుగైదేళ్లలో అక్కడ కూడా అభివృద్ధి వేగవంతమవుతుందని అధికారులు భావిస్తున్నారు.చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, మేడ్చల్, ఘట్‌కేసర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం మండలాల పరిధుల్లో ప్రభుత్వ స్థలాల వివరాలను అధికారులు ఇప్పటికే సేకరించారు. ఒక్కో ప్రాంతంలో కనీసం 1000 ఎకరాలు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. సెజ్ తరహాలో ఒకేచోట 200, 300 ఎకరాలు సేకరించాలని భావిస్తున్నారు. పరిశ్రమలు, ఐటీ సంస్థలకు సమీపంలో ప్రభుత్వ స్థలాలను అభివృద్ధి చేస్తే అక్కడ ఉద్యోగులు, కార్మికులు నివాసముండేందుకు వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు.

# కాకలుతీరిన కమ్యూనిస్టు యోధుడు

భారత రాజకీయ రంగంలో అగ్రశేణి నాయకుల్లో ఒకరైన జ్యోతిబసు భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సి స్టు) తొలితరం నాయకులు, మొదటి పోలిట్ బ్యూరో సభ్యులు. 23 సంవత్సరాలు వరసగా ఒకే రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ పాలనా అనుభవ శాలి. ప్రధాని కావడానికి అవకాశం వచ్చినా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ ఆదేశానుసారం దూరంగా నిలిచి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన నిబద్దత కలిగిన ఆదర్శ నేత ఆయన. సీపీఎం కురువృద్ధుడు జ్యోతిబసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు విరామం లేకుండా ముఖ్యమంత్రిగా సేవలం దించి చరిత్ర సృష్టించారు. పశ్చిమ బెంగాల్‌లో రైతాంగ కార్మికులను సమీకరించి రైతాంగ ఉద్యమాల్లో, పీడిత ప్రజల ఉద్యమాల్లో జ్యోతి బసుది పాత్ర మరువ లేనిది. దేశంలో గ్రామ పంచాయతీ వ్యవస్థ ను బలోపేతం చేసి భూ సంస్కర ణలు అమలు చేసి కౌలుదారు లకు, కార్మికులకు రక్షణ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంగా బెంగాల్‌ను తీర్చిదిద్దిన పాలనా సంస్కరణ వాది జ్యోతిబసు. 1914 జూలై 8న కోల్‌కత్తాలో బెంగాలీ మధ్యతరగతి కుటుంబం లో జ్యోతి బసు...నిశికాంత్ బసు, హేమలతా బసు దంపతులకు జన్మించారు. స్థానికంగా కలకత్తా (నేటి కోల్‌కత) లోనే జ్యోతి విద్యా భ్యాసం చేశారు. ప్రెసిడెన్సీ కళా శాలలో బసు తన డిగ్రీ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం 1935 లో ఇంగ్లాండు వెళ్ళారు. ఇంగ్లాండులో న్యాయ శాస్త్రంలో విద్యనభ్యసించే సమయంలో గ్రేట్ బ్రిటన్ కమ్యూ నిస్టు పార్టీ వైపు ఆకర్షితులై, రాజకీయాలపై ఆసక్తి పెంచు కున్నారు. 1938లో జవ హర్ లాల్ నెహ్రూ లండన్ పర్యటన సమయంలో సదస్సు నిర్వహణ బాధ్యతను జ్యోతి బసు తీసు కున్నారు సుభాష్ చంద్రబోస్ పర్యటన సమయంలో కూడా జ్యోతి బసు ఏర్పాట్లు చేసారు.1940లో న్యాయశాస్త్ర విద్య పూర్తి చేసుకొని మిడిల్ టెంపుల్ వద్ద బారిస్టర్‌గా అర్హత సాధించి, అదే సంవత్సరంలో భారత దేశానికి తిరిగి వచ్చారు. 1944లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలో పాలు పంచుకొని ఆ తరువాత యూని యన్ ప్రధాన కార్యదర్శి అయ్యారు.1946లో తొలిసారిగా బెంగాల్ శాసనసభకు ఎన్నికయ్యారు. బి.సి. రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో శాసనసభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1967లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపో వడంతో అజయ్ ముఖోపాధ్యాయ నేతృత్వంలోని ప్రభుత్వంలో 1967 నుండి 1969 వరకు పశ్చిమ బెంగా ల్ ఉప ముఖ్య మంత్రిగా వ్యవహ రించారు.1972 లో రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయగా, జ్యోతి బసు కూడా తన శాసనసభ స్థానంలో ఓటమి పాలైనారు. తర్వాత 1977 జూన్ 21 నుండి 2000 నవంబరు 6 వరకు నిరాటంకంగా జ్యోతి బసు వరుసగా 5 సార్లు ముఖ్య మంత్రిగా పని చేశారు. తద్వారా దేశంలో ఒక రాష్ట్రానికి అత్యధిక కాలం పాటు ముఖ్య మంత్రిగా కొనసాగిన రికార్డును కూడా జ్యోతి బసు నెల కొల్పారు. సి.పి.ఐ (ఎం) పోలిట్ బ్యూరో నిర్ణయం వల్ల 1996లో దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని వదులు కున్నారు. 2000లో ముఖ్య మంత్రి పదవి నుండి వైదొలిగిన జ్యోతి బసు జనవరి 17, 2010న 96 సంవత్సరాల వయస్సులో మరణించారు.

## మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కేసు నమోదు

**నాగర్‌కర్నూల్ :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కేసు నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలోని భ్రమరాంబ ఆలయం వద్ద నిన్న(గురువారం) రాత్రి పోలీసు విధులకు ఆటంకం కలిగించాడని మాజీ ఎమ్మెల్యే బాలరాజుపై ఎస్ఐ రమేశ్ ఫిర్యాదు చేశారు. ఈమేరకు గువ్వల బాలరాజు, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ ఆలయంలో ఉన్నాడని, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును ఆలయంలోకి అనుమతించలేదు. దీంతో గువ్వల బాలరాజు, బీఆర్ఎస్ నేతలు అధికారులు, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు, గువ్వల బాలరాజు అనుచరుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఆలయం ఎదుటే బైఠాయించి వారు నిరసన తెలిపారు.

# ముమ్మరంగా రేషన్ కార్డ్ సర్వే



సత్తుపల్లి జనవరి16 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డు సర్వేలను,మున్సిపల్ కమిషనర్ రవిబాబు ఆధ్వర్యంలో 23 మంది ఆఫీసర్లతో సర్వే గురువారం ప్రారంభించారు. వార్డుల్లో ప్రతి ఇంటికెళ్లి అర్హత గల వారికి రేషన్ కార్డు ఇచ్చే విధంగా సర్వే ప్రక్రియ ముమ్మరంగా జరుగుతుంది. ఈ సర్వే ఈనెల 20 తేది వరకు జరుగుతుందని, వార్డులలో గల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 7వ వార్డ్ లో వార్డ్ ఆఫీసర్ బుర్రి వెంకటేశ్వర్లు సర్వే చేస్తూ రేషన్ కార్డుకు కావలసిన అర్హతలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ పూర్తి డేటాను సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, రామారావు, రామకృష్ణ, నజీర్, హమీద్, స్వప్న గుంట్రు సూర్య పాల్గొన్నారు.

# సింగరేణి మండల నూతన పెయింటర్ సంఘం కమిటీ ఎన్నిక



కారేపల్లి, జనవరి 16, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రంలో గల సంత వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో గురువారం మండల పరిధిలోని పెయింటర్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నూతన మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గత కొద్దిరోజుల కిందట ఏర్పాటు చేసుకున్న కమిటీని తాత్కాలికంగా ఎందుకు ఇవ్వడం జరిగింది. నూతనంగా ఏర్పాటు అయిన కమిటీలో అధ్యక్షులుగా నక్క సురేష్, ఉపాధ్యక్షులు కె .సాయి, కార్యదర్శి జి రవి, కోశధికారి పి. సత్యం, సహాయ కార్యదర్శి ఏ. వెంకటేష్, గౌరవ సలహాదారులుగా జే. కుమార్ యాదవ్, జి .నరసింహారావు, ఆదేర్ల రామారావు, పాషా కమిటీ సభ్యులుగా రమేష్, జానీ, ఖదీర్ మాలిక్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో పురుగుమందు తాగి వ్యక్తి మృతి

కల్లూరు జనవరి 16 ప్రజా జ్యోతి:

ఆర్థిక ఇబ్బందులు భరించలేక పురుగుమందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన కల్లూరులో చోటు చేసుకుంది.ఎస్సై హరిత తెలిపిన వివరాల ప్రకారం కల్లూరులో కారు మెకానిక్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న మొగిలిచర్ల ప్రతాప్(38),తండ్రి వెంకన్న అను వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు భరించలేక మనస్థాపానికి గురై బుధవారం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా గురువారం మరణించడం జరిగింది.తన తమ్ముడు మొగిలిచర్ల ప్రవీణ్ ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు కచ్చితంగా అందాలి ఏ.ఎం.సి దోమ

సత్తుపల్లి జనవరి16 ప్రజా జ్యోతి.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు కచ్చితంగా అందాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. గురువారం వేంసూర్ మండల అధికారుల తోటి రైతు వేదికలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు కొత్త పథకాలు అమలు చేస్తుందని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి బృహత్తరమైన పథకాలను ప్రవేశపెట్టడంతో అర్హులందరికీ కచ్చితంగా పథకాలు చేరే విధంగా శ్రీకారం చుట్టాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు లబ్ధి జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, బట్టి, ఎమ్మెల్యే మట్టా రాగమయి వారి సహాయ సహకారాలతో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని,ఇలాంటి



సంక్షేమ పథకాలు నిరుపేదలకి కచ్చితంగా అందాలని అధికారులకు సూచించారు. ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్,ఏఎంసి వైస్ చైర్మన్ గొర్ల వెంకట అప్పారెడ్డి,ఏవో,ఏపిఎం, ఏపీవో,ఉపాధి సిబ్బంది, ఐకెపి సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**-100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు**

**-మద్దులపల్లి మార్కెట్ నిర్మాణంతో ఖమ్మం మార్కెట్ పై ఒత్తిడి తగ్గుదల**

**-ప్రపంచంలోనే మేటి మార్కెట్ హైదరాబాదులో నిర్మాణానికి ప్రణాళిక**

**-బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్, సీపీ లతో కలిసి సందర్శించిన మంత్రి తుమ్మల**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మార్కెట్ లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమని, దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు. ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతున్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని, 10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వల్ల ప్రమాద విస్తృతి తగ్గిందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు, ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని, మార్కెట్ లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని, మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో వెయ్యి కోట్లు గాని, రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని, విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరాలలో ఈ మార్కెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్ లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని, రైతులకు వ్యాపారులకు సౌకర్యంగా ఉండే విధంగా, ఎవరు నష్టపోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు. నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్, పక్కన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినందున మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాకాలంలోపు మార్కెట్ కు స్వరూపం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ట్రేడర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు

**-బహుమతులు అందజేసిన అజ్మీర వీరన్న.**

**కారేపల్లి, జనవరి16, ప్రజా జ్యోతి :**

సంక్రాంతి సందర్భంగా జీవన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న మూడు మండలాల షటిల్ బ్యాట్మింటన్ పోటీలు బుధవారం రాత్రి రైల్వే స్టేషన్ రోడ్ లోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ఫైనల్ మ్యాచ్ తో ముగిశాయి. సంక్రాంతి సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఆదాయ పన్ను అధికారి లావుడియా జీవన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో సింగరేణి, కామేపల్లి, ఇల్లందు మండలాల షటిల్ బ్యాట్మెంటన్ పోటీలలో మూడు మండలాల నుంచి సుమారు 25 జట్లు తలపడ్డాయి. ఫైనల్ లో కామేపల్లి జట్టు కెప్టెన్ మేఘ వర్షిత్, యశ్వంత్, కారేపల్లి జట్టు కెప్టన్ షేక్ అమీర్ పాషా, కాకాటి సాయి జట్ల మధ్య జరగగా మూడు సెట్లు మ్యాచులు 2-1 తో కామేపల్లి నాయుడు టీం ప్రథమ స్థానం కైవసం చేసుకుంది, ద్వితీయ స్థానం కారేపల్లికి చెందిన అమీర్ టీం కైవసం చేసుకుంది. విజేతలకు లావుడియా జీవన్ లాల్ ప్రధాన అనుచరుడు సింగరేణి మండలానికి చెందిన అజ్మీర వీరన్న చేతుల మీదుగా బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా మ్యాచ్ ప్రారంభానికి ముందు లావుడియా జీవన్ లాల్ వీడియోకాల్ లో యువకులకు సందేశం తెలియజేశారు. యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలనే ఉద్దేశంతో చేసిన చిన్నపాటి ప్రయత్నానికి తనవంతుగా సహాయపడినందుకు సంతోషంగా ఉందన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి షీల్డ్, 5016, ద్వితీయ బహుమతి షీల్డ్, 3016 రూపాయాలను అందజేశారు. టోర్నీ మొత్తంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు మేగా వర్షిత్ కు ఉత్తమ ప్రతిభ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అజ్మీర వీరన్న మాట్లాడుతూ నేడు సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో మైదానంలో క్రీడలు కనుమరుగవుతున్నాయని భవిష్యత్తు తరాలకు ఇది ఎంత మాత్రం సరైనది కాదన్నారు. టోర్నీ నిర్వహించాలనే సంకల్పం చేసిన కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఇలానే టోర్నీలో నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అజ్మీరా వీరన్న, సురేందర్ మనియర్, మేదరి టోనీ, ఎండి అనీఫ్, నరేష్, గంగరాబోయిన మురళి, శ్యామ్, నిర్వాహక కమిటీ సభ్యులు జూపల్లి రాము, జూపల్లి అశోక్, దామెర్ల నాగరాజు, సాతునూరి జన్ వెస్లీ, షేక్ మహబూబ్, గజ్జెల సంపత్, అద్దంకి విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# హలో మాదిగ.. చలో హైదరాబాద్




**-మందకృష్ణ మాదిగ పిలుపు**

**- లక్ష డప్పులు వేయి గొంతుల పాటల సిడి ని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ**

**-ఖమ్మం లోని ఎన్ 7 స్టూడియోస్ లో అట్ట హసంగా సిడి ఆవిష్కరణ వేడుకలు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

వచ్చే నెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రూపొందించిన పాటల సిడి ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, ఎస్సీ వర్గీకరణ ఆశాజ్యోతి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆవిష్కరణ చేశారు. ఖమ్మం లోని మామిళ్లగూడెం ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో ఉన్న ఎన్ 7 స్టూడియోస్ లో ఈ పాటల సిడి ని ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న తో కలిసి మంద కృష్ణ మాదిగ అట్ట హసంగా గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు... వేల గొంతు కుల కార్యక్రమం కానీ విని ఎరుగని రీతిలో జరగబోతుందని, ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు, మేధావులు సబండవర్గాలు తరలిరాబోతున్నాయని తెలిపారు. ఎస్సీల న్యాయబద్ధమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఫిబ్రవరి 7 న లక్షలదిగా హైదరాబాద్ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ఎన్ 7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ ఆధ్వర్యంలో 20 పాటలతో సిడి ని రూపొందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న,గిద్దె గళం గిద్దె రామ నర్సయ్య, ఎన్7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ,మ్యూజిక్ డైరెక్టర్ బొమ్మెర అరవింద్, వినయ్, బలరాం, దగ్గుపాటి రమా దేవి, సినిమాటిక్ శ్యామ్, సినిమా డైరెక్టర్ సాయి,సింగర్ అక్బర్, రచయిత కొమ్ము రవి, టెక్నికల్ టీమ్ వాసు, కిరణ్ ,ప్రసాద్, శ్రావణ్, సందీప్, ముప్పిటికుంట్ల ప్రవీణ్, జాక్సన్ పలువురు జర్నలిస్టులు, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎం రాష్ట్ర బహిరంగ సభను విజయవంతం చేయండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు**




**పాలేరు జనవరి16 ప్రజా జ్యోతి**

ఈనెల 25,26 లో సంగారెడ్డిలో జరుగు సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవన్ సిపిఎం ఆఫీస్ లో రాష్ట్ర మహాసభలు పోస్టర్ని ఆవిష్కరించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎం మహాసభలు సంగారెడ్డి లో జరుగుతున్న సందర్భంగా రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో రైతులు కూలీలు సమస్త ప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతూ పరిష్కారం దిశగా పోరాటాలు చేస్తూ పోరాడుతున్న సిపిఎం పార్టీని ఆదరించాలని కోరుతూ పార్టీ కార్యకర్తలు ప్రజల వద్దకు వస్తున్న సందర్భంలో ఆర్థికంగా హార్థికంగా సహాయ సహకారాలు అందించాలని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లెల షన్మత రావు ,మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరు వెంకటేశ్వరరావు, మూడు గన్యా నాయక్, శీలం గురుమూర్తి, కెవిపిఎస్ జిల్లా నాయకులు బాపట్ల సత్యనారాయణ, కందుల బాబు, మునగాల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకుందాం

**-భానోత్ రామ్ సింగ్ నాయక్.**



**కారేపల్లి, జనవరి 16, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రంలో గురువారం ఐ ఎఫ్ టి యు మండల యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి భానోత్ రామ్ సింగ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగుగా మార్చడాన్ని ప్రతిఘటించి, కాంట్రాక్టు ప్రైవేటీకరణ విధానాలను తిప్పి కొడదాం, ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించుకుందాం అని ఆయన అన్నారు. బలమైన విప్లవ ఉద్యమాన్ని నిర్మాణం చేద్దాం ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును 18 జనవరి 2025 న స్నేహ సాహితీ గ్రంథాలయం మార్కెట్ కాలనీ గోదారి గని పెద్దపల్లి లోజరుగు జిల్లా సదస్సును జయప్రదం చేయాలని, ఈ సందర్భంగా సమావేశపు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పోలారి శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ మండల కార్యదర్శి భూక్య శివ నాయక్, హమాలీ నాయకులు భిక్షం, లింగస్వామి,సైదులు, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో రైతు భరోసా సర్వే ప్రారంభం

**-సాగేతర భూములను తనిఖీ చేసిన కూసుమంచి తహసీల్దార్ కరుణశ్రీ.**





జనవరి జనవరి 16 ప్రజా జ్యోతి

భూమి సాగు చేసే రైతులకు పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా పథకంలో భాగంగా ప్రభుత్వాదేశాల మేరకు చేపట్టిన భూ సర్వే కార్యక్రమాన్ని గురువారం కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ ప్రారంభించారు. మండలానికి నోడల్ అధికారిగా ఉన్న తహసీల్దార్ కరుణశ్రీ కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో సాగేతర భూములను సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి తనిఖీ చేశారు. గ్రామంలో రహదారి పక్కనే ఉన్న రైస్ మిల్, వెంచర్లు, సిమెంట్ పైప్ ల పరిశ్రమలు, జిన్నింగ్ మిల్, కోళ్ళ పామ్స్ తదితర భూములను తహసీల్దార్ , రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీ రాజ్ శాఖా ఉద్యోగులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఆ భూములను పరిశీలించారు. భూముల యజమానులతో మాట్లాడారు. ఆన్ లైన్ లో సర్వే వివరాలను పరిశీలించారు. రెవెన్యూ గ్రామంలో ఉన్న భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సర్వే చేయాలని, సర్వే పారదర్శకంగా చేయాలని ఉద్యోగులకు తహసీల్దార్ సూచించారు. కచ్చితంగా రైతులు సాగు చేస్తున్న భూమికి, ఈ ఏడాది సాగు చేయని భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గుట్టలు, వెంచర్లు, పరిశ్రమలు కల్గిన భూములకు రైతు భరోసా ఇవ్వోద్దనే ఆలోచనతో ప్రభుత్వం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో సర్వే చేయాలని ఆదేశించినట్లు తహసిల్దార్ కరుణశ్రీ తెలిపారు. అందుకే రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీ రాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి సర్వే చేయాలని సూచించారు. కచ్చితమైన క్షేత్ర స్థాయి సందర్శనతో కూడిన సర్వే చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హత లేకుండా భూములకు రైతు భరోసా ఇవ్వోద్దని తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, సర్వేయర్ నందిలాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, బెజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి






**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

# జీళ్ళచెరువులో రేషన్ కార్డుల రీ సర్వే ప్రారంభం

**-సర్వేను ప్రారంభించిన కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ**

పాలేరు జనవరి 16 ప్రజా జ్యోతి







కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో కొత్త రేషన్ కార్డులకు రీసర్వేను కూసుమంచి మండల తహసీల్దార్ కరుణ శ్రీ గురువారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు ప్రభుత్వ పథకాలు ఈ నెల 26 నుంచి అమలు చేస్తుండగా, వాటికీ లబ్ధిదారుల ఎంపిక కోసం ఈనెల 16 నుంచి రీ సర్వే చేయాలని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి అధికారులకు ఆదేశించారు. అందులో భాగంగానే కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ ప్రారంభించారు. గ్రామంలోని లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కరుణశ్రీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సూచనతో జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఆదేశాలు మేరకు కూసుమంచి మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ కార్డులకు లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధిదారుల లిస్ట్ ను ప్రతి గ్రామానికి ఇప్పటికే పంపించడం జరిగిందని, ఆ లిస్ట్ ను రీ సర్వే చేయాలని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు చెప్పడం జరిగిందన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్వే చేస్తున్నామని తెలిపారు. రీసర్వే ప్రక్రియ చాలా పారదర్శకంగా జరుగుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు కూడా చాలా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, బెజవాడ శ్రీకాంత్, సిబ్బంది రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో పని చేయాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ప్రజలకు వేగవంతంగా సేవలు అందించాలి
-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
-వేంనూరు మండలంలో తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి







ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల సేవా దృక్పథంతో పని చేసి, ప్రభుత్వ వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం వేంసూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డ్రగ్స్ (మందుల)నిల్వల సద్వినియోగం, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన, రెస్పాన్స్ అయ్యే విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. మందుల వివరాలు ఎప్పటి కప్పుడు అప్డేట్ చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు. ల్యాబరేటరీ పరిశీలించి, ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ లో పరీక్షలకు కావాల్సిన పరికరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. టేలీమానస్ నిర్వహణ గురించి, ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది పని తీరుపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, పద్ధతి మార్చుకోకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం పట్ల సహించమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు సేవలు నిర్ణీత కాలంలోగా అందజేయాలని, ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిర్యాదులు వస్తే సహించేది లేదని, కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా వేంసూరు మండల తహసీల్దార్ ఎం.ఏ. రాజు, వైద్యాధికారులు డా. కె. ఇందు ప్రియాంక, డా. కె. శ్రీవిద్య, డా. ఎస్కె. హసీనా, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

మధిర ఆర్సి ప్రజా జ్యోతి



శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణలో మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి కాజా చక్రధర్ రావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు, వనమా వేణుగోపాలరావు, ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి నాళ్ల సత్యంబాబు, మధిర మండలం ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు పల్లబోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు, దాచేపల్లి ముత్యాలు, మధిర టౌన్ అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, కోశాధికారి వేములపల్లి శ్రీనివాసరావు, మధిర టౌన్ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ళ కృష్ణ, ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం అధ్యక్షులు కపిలవాయి జగన్మోహన్రావు, వేముల వీరభద్రం, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న భూక్య సురేష్ నాయక్

-గిరిజన కుటుంబంలో పుట్టిన ముగ్గురు విద్యా కుసుమాలకు రూ.30 వేల ఆర్ధిక సాయం
- రాజకీయాలు, దాతృత్వాలతో ప్రజలకు అండగా సురేష్ నాయక్




పాలేరు జనవరి16 ప్రజా జ్యోతి

పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం,వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ తన దాతృత్వ హృదయాన్ని మరోసారి చాటుకున్నాడు. తను చేస్తున్న సేవలను సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న రఘునాధపాలెం మండలం, రాములు తండకు చెందిన ఓ నిరుపేద గిరిజన కుటుంబం తమ పిల్లల విద్యకు సహాయం చేయాలని స్వయంగా కలిసి ఈనెల 12న కోరారు. ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం గురువారం రోజున వారి ఇంటి వద్దకు వెళ్లి రూ.30 వేలు సహాయం చేసి తన దాతృత్వ హృదయాన్ని చాటుకున్నాడు. కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీలో ఎంటెక్ ఫైనల్ ఇయర్ చదువుకుంటున్న వారి పెద్ద కుమార్తె సుప్రియ, డిగ్రీ పూర్తి చేసి యూనివర్సిటీలో క్యాట్ కోచింగ్ తీసుకుంటున్న రెండో కుమార్తె ప్రియ, ఉత్తరప్రదేశ్ లోని మీర్జాపూర్ లో బీకాం హానర్స్ సెకండ్ ఇయర్ చదువుతున్న కుమారుడు ఈశ్వర్ కు రూ.10వేలు చొప్పున ఒక్కొక్కరికి ఇచ్చాడు. తాము కోరిన సహాయం మేరకు ఆర్థిక సాయం చేసిన సురేష్ నాయక్ కు ఆ గిరిజన కుటుంబం, తండవాసులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సురేష్ నాయక్ చేస్తున్న సేవలను కాంగ్రెస్ నాయకులు సైతం అభినందించారు. ఓ పక్క రాజకీయాల్లో తన సేవలను అందిస్తూనే మానవతా దృక్పథంతో దాతృత్వాలు చేస్తుండడం పై పలువురు మానవతావాదులు శభాష్ సురేష్ అంటూ కొని యాడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, రఘున్నాథపాలెం మండల అధ్యక్షులు బాలాజీ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడ మోతిలాల్ నాయక్ మాజీ సర్పంచ్,రఘున్నాథపాలెం మండల నాయకులు చంద్రం రిటైర్డ్ ఏఎస్ఐ, బోడ తావుర్య నాయక్, రిటైర్డ్ ఏఎస్ఐ, బానోతు తావూరియా నాయక్, బోడ లక్పతి, మల్లెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బండి వెంకన్న,రఘునాథపాలెం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నయ్య నాయక్,కల్లెం శేష్ రెడ్డి, వెంకట్,సత్తార్ మరియు రాములు తండా గ్రామ అధ్యక్షులు భానోత్ వెంకట్రాం నాయక్ పాల్గొన్నారు.

## నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

-ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన చంద్రుపట్ల గ్రామ ప్రజలు



కల్లూరు జనవరి 16(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని చంద్రుపట్ల చుట్టుపక్కల గ్రామాలైన రఘునాథ్ బంజర,రఘునాథ గూడెం,వాత్యా నాయక్ తండాలను కలుపుతూ నూతనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో ఆ గ్రామాల ప్రజల విన్నపం మేరకు స్థానిక సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టరాగమయి దయానంద్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ విషయంపై మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పేర్కొన్నారు. గతంలో పలుమార్లు చంద్రుపట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే కి ఇట్టి విషయమై వినతిపత్రాలు అందించగా ఎమ్మెల్యే చొరవ వల్ల భవిష్యత్తులో చంద్రుపట్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయటానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కి స్థానిక కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కి చంద్రుపట్ల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,డైరెక్టర్ లింగన బోయిన పుల్లారావు,పరిగడుపు బాబురావు రాయి నాగేశ్వరరావు ఆముదాల శ్రీను జప్పిడి నరసింహారావు జయరాజు తిప్పారెడ్డి రామనరసింహా రావు భారతి రాజా సీతారాములు జగదీష్ జమలయ్య చీపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లంకా సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డియంహెచ్ఓ కళావతి





పెనుబల్లి, జనవరి 16, ప్రజాజ్యోతి :

పెనుబల్లి మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతి తనిఖీ చేయడం జరిగినది. సెంట్రల్ డ్రగ్ స్టోర్, వాక్సిన్ స్టోరేజ్ రూమ్ మరియు ఇన్ పేషెంట్ వార్డు, ల్యాబ్ లను పరిశీలించడం జరిగింది. అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డ్స్ రిజిస్టర్స్ వెరిఫై చేసి స్టాఫ్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని ఆరోగ్య సేవలు మరియు కార్యక్రమాలు రోగులకు అందేలా చూడాలని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని కార్య కలాపాలలో ఖమ్మం జిల్లాలో ముందు ఉంచాలని లంకసాగర్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దుర్గా, హెచ్ఈ సాంబశివ రెడ్డి, సి హెచ్ ఓ పూలమ్మ, పి హెచ్ ఎన్ సుగుణ, పీహెచ్ సి సూపర్వైజర్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 18న ఏపి పర్యటనకు అమిత్ షా




" జనవరి 16, ప్రజాజ్యోతి :

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రానున్నారు. కృష్ణా జిల్లా, గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్ (NDRF), ఎన్ఐడీఎం (NIDM) ప్రాంగణాలను కేంద్ర హోంమంత్రి ప్రారంభించనున్నారు. శనివారం రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరానికి వస్తారు. ఆ రోజు రాత్రి ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో అమిత్ షాకు విందు ఏర్పాటు చేశారు. అనంతరం విజయవాడలోని హోటల్లో బస చేస్తారు. 19న ఉదయం ఎన్ఐడీఎం కేంద్రం, ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్‌ను ఆయన ప్రారంభిస్తారు. ప్రారంభోత్సవం తర్వాత అమిత్ షా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

# మాజీ ప్రజా ప్రతినిధులను పరామర్శించిన తుమ్మల

కల్లూరు జనవరి 16(ప్రజా జ్యోతి):

గురువారం కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించడం జరిగింది. లింగాల గ్రామంలో మట్టూరి భద్రయ్య,కట్టా పుల్లయ్య ని ఎర్రబోయినపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో సాయిన్ని అప్పారావు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించడం జరిగింది.అనంతరం చంద్రుపట్ల గ్రామంలో వల్లభనేని భద్రయ్యని పరామర్శించగా ఈ సందర్భంగా చంద్రుపట్ల,లింగాల, ఎర్రబోయినపల్లి గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలతో మాట్లాడుతుండగా తుమ్మల నాగేశ్వరరావు అభివృద్ధిని తలుచుకుంటూ సంతోషం వ్యక్త పరచడం జరిగింది. చంద్రుపట్ల సబ్ సెంటర్ ని, రఘునాథ గూడెం గ్రామాన్ని చెన్నూరు పీహెచ్సీ నుంచి కల్లూరు పీహెచ్సీకీ మార్చమని స్థానిక ప్రజల కోరడం తో పాటు చంద్రుపట్ల స్కూల్ కి అదనపు గదులు కావాలని కోరగా వెంటనే డిఎం%డ%హెచ్ఓ తో పాటు డిఈఓ కి ఫోన్ చేసి చంద్రుపట్ల సబ్ సెంటర్ ని కల్లూరు పీహెచ్సి కి మార్చమని చెప్పడంతో పాటు చంద్రుపట్ల స్కూల్ కి అదనపు గదులు కేటాయించే విషయం పై ఎమ్మెల్యే తో చర్చించి అదనపు గదులు కేటాయించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, పోట్రు సత్యం, దిరిశాల నరసింహారావు, కల్లూరు పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.





# గర్భిణీలు ప్రైవేటు ఆసుపత్రి వెళ్ళి ప్రాణాలు కోల్పోవద్దు

**-ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెంచండి డి ఎం హెచ్ ఓ.**

సత్తుపల్లి జనవరి16 ప్రజా జ్యోతి.

గర్భిణీలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ప్రాణాలు కోల్పోవద్దని,డిఎంహెచ్ఓ కళావతి భాయ్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి,మండల పరిధిలోని గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి ఎంతమంది ఓపి వస్తున్నారు, ఎన్ని పరీక్షలు చేస్తున్నారు, మందుల నిలవలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటీవల గర్భిణీలు ప్రైవేట్ ఆస్పత్రికి పోయి ప్రాణాలు కోల్పోయారని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు సంఖ్య పెంచి,గర్భిణీలకు అవగాహన ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులపై మర్యాదగా ప్రవర్తించి,వాళ్ళకి వైద్యం అందించాలని, విధులలో సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన సేవల అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్న మందుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆమె వెంట డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తలారి సీతారాం, డాక్టర్ అవినాష్ సిబ్బంది ఉన్నారు.






# మహిళలు ఆర్థికంగా బలపడాలి...

**-జిల్లా కలెక్టర్: ముజామిల్ ఖాన్**

పెనుబల్లి, జనవరి 16, ప్రజాజ్యోతి :





పెనుబల్లి మండలంలో గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ విస్తృతంగా పర్యటించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా రుణాలు పొంది ఏర్పాటు చేసుకున్న కుటీర పరిశ్రమలను ఆయన ప్రారంభించారు. మొత్తం మండలంలో నాలుగు టైలర్ షాపులు, ఒక బ్యూటీ పార్లర్, ఒక రెడిమెడ్ షాపు, ఒక ఫోటో స్టూడియో లను మహిళ లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టైలరింగ్ షాప్ లో కలెక్టర్ ముజిమిల్ ఖాన్ స్వయంగా కుట్టు మిషన్ పై కూర్చుని బట్టలకు కుట్టు వేశారు. రుణాలు పోంది స్వయంగా ఉపాది పొందుతున్న మహిళలను వ్యాపార లాభ నష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎమైనా ఎక్యూవ్ మెంట్ అవసరం అయితే రుణాలను మంజూరు చేయ్యాలని అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు లబ్ధి చేకూరేలా తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా రుణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. రుణాలు పొందిన మహిళలు వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా బలపడాలని సూచనలు చేశారు.